



దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 166 గురువారం 19-06-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..


## బాపూ విమానం కొన్నాడు...



- ఫోన్ టాపింగ్ ద్వారా డబ్బులు, అధికారం, అంతులేని ఆస్తులు భూములు పోగేసు కున్నారు. అవ్వి జప్తి అవుతాయా!
- అసలు కధ బహిర్గతం అవుతోంది!
- చట్టం తన తన పని తాను చేసుకుంటూ పోతే.. కల్వకుంట్ల చరిత్ర ఇక రాజకీయ సమాధి

' ఫోన్ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రోజురోజుకు కొత్త పరిణామంతో ముందుకు వస్తుంది, దేశం మొత్తం గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి, ఫోన్ టాపింగ్ వైపే తొంగి చూస్తోంది... తెలంగాణ రాష్ట్రం తో పాటు ఆంధ్రప్రదేశ్, మరియు కేంద్ర ప్రభుత్వ మంత్రులు, సుప్రీంకోర్టు జడ్జిలు, హైకోర్టు జడ్జీ, రాజకీయ ప్రత్యర్థులు కాంగ్రెస్ బీజేపీ నాయకుల ఫోన్లను కెసిఆర్ ఆదేశాల మేరకే ఎస్ ఐ బి చీఫ్ ప్రభాకర్ రావు ట్యాపింగ్ కు పాల్పడ్డారని సిట్ విచారణ లో ఒప్పుకున్నట్లు వార్తలు వైరల్ అవుతున్నాయి. సినీ తారలు,భార్యభర్తల వ్యక్తిగత వ్యవహారాలు, ఆఖరికి తన కుటుంబం ఫోన్ కూడా టాపింగ్ చేశారని జనం పిచ్చాపాటిగా మాట్లాడుకుంటూ నవ్వు కుంటున్నారు.. అంతెందుకు హెూమ్ మినిస్టర్ అమిత్ షా ఫోన్ కూడా ట్యాపింగ్ చేసారు అని వార్తలు షికారు చేస్తున్నాయి"

మిగతా 5లో...

## చివరి అస్త్రంగా న్యాయపోరాటం

- బనకచర్లపై తెలంగాణ సర్కారుకు అఖిలపక్షం మద్దతు
- ఈ ప్రాజెక్టు కడితే ఏపీ నీటి హక్కులు కోరే ప్రమాదం
- ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి ఉత్తమ్‌కుమార్
- కలిసికట్టుగా పోరాడుదాం: బీజేపీ ఎంపీలు
- రాజకీయాలొద్దు.. వాకౌట్ చేస్తున్నా: ఎంపీ వద్దిరాజు



**హైదరాబాద్, జూన్ 18:** గోదావరి–బనకచర్లపై చివరి అస్త్రంగా న్యాయపోరాటం చేయాలని అఖిలపక్షం ఎంపీలు నిర్ణయించారు. ఈ అంశంపై తెలంగాణ ప్రభుత్వం చొరవ, చేస్తున్న పోరాటానికి మద్దతిచ్చారు. ఏపీ ప్రతిపాదించిన గోదావరి–బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టుపై ఎంపీల అభిప్రాయ సేకరణకు బుధవారం సచివాలయంలో నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన రెండున్నర గంటలపాటు జరిగిన అఖిలపక్షం సమావేశంలో వారు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి, బీజేపీ నుంచి డీకే అరుణ, రఘునందన్‌రావు, బీఆర్ఎస్ నుంచి వద్ది రాజు రవిచంద్ర, మజ్లిస్ తరపున అసదుద్దీన్ ఒవైసీ, కాంగ్రెస్ నుంచి రేణుకాచౌదరి, మల్లురవి, సురేశ్ షెట్కార్, బలరాం నాయక్, రవికుమార్ యాదవ్, రామసహాయం రఘురామిరెడ్డి, రఘువీర్‌రెడ్డి, జి.వంశీ, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి హాజరయ్యారు. డీకే అరుణ, రఘునందన్‌రావు మాట్లాడుతూ.. బనకచర్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అన్యాయం చేయదని భావిస్తున్నట్లు తెలిపారు. ఒకవేళ అన్యాయం జరిగితే.. సంఘటితంగా పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. గోదావరి, కృష్ణాల్లో ఏయే ప్రాజెక్టులకు అనుమతులు రావాల్సి ఉంది? ప్రతిబంధకాలేంటి? అని వారు అడగ్గా.. మధ్యలో జోక్యం చేసుకున్న సీఎం.. "ఆ వివరాలను ఎంపీలందరికీ పంపుతాం" అని స్పష్టం చేశారు.

## అపరేషన్ సింధు షురూ..

### ఇరాన్‌లో చిక్కుకుపోయిన భారతీయుల తరలింపు



**న్యూఢిల్లీ:** ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య యుద్ధం తీవ్రమవుతుండటంతో ఇరాన్‌లో చిక్కుకుపోయిన భారతీయుల తరలింపునకు కేంద్ర ప్రభుత్వం బుధవారంనాడు ప్రత్యేక ఆపరేషన్ ప్రారంభించింది. దీనికి 'ఆపరేషన్ సింధు' అనే నామకరణం చేసింది. తొలి దఫాగా జూన్ 17న ఉత్తర ఇరాన్ నుంచి అక్కడి భారత రాయబార కార్యాలయం విజయవంతంగా అర్మేనియాకు తరలించిన 110 మంది భారతీయ విద్యార్థులను భారత్‌కు తీసుకువస్తున్నారు. అర్మేనియా క్యాపిటల్ సిటీ యెరవాన్ నుంచి బుధవారంనాడు ప్రత్యేక విమానంలో న్యూఢిల్లీకి వీరు బయలుదేరారు. ఈ విమానం గురువారం తెల్లవారుజామున ఢిల్లీకి చేరుకుంటుందని కేంద్ర విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ తెలిపారు. కాగా, భారతీయులను సురక్షితంగా తరలించేందుకు సహకరించిన ఇరాన్, అర్మేనియా ప్రభుత్వాలకు భారత ప్రభుత్వం కృతజ్ఞతలు తెలిపింది. విదేశాల్లోని భారత పౌరుల భద్రత తమ అత్యంత ప్రాధాన్యతా క్రమాల్లో ఒకటని ఇండియా పునరుద్ఘాటించింది. ఇందులో భాగంగా టెహ్రాన్‌లోని ఇండియన్ ఎంబసీ అక్కడి హై–రిస్క్ జోన్లలో ఉన్న భారతీయులను ఇరాన్‌లోని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తోంది. టెహ్రాన్‌లోని ఇండియన్ ఎంబసీతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు సాగించాలని అక్కడి భారతీయులను కోరింది.



# బనకచర్ల పాపం కేసీఆర్‌దే

## తెలంగాణకు తీరని ద్రోహం చేశారు

- 2016, 2019లో చంద్రబాబు, జగన్‌తో భేటీల్లో ఈ ప్రాజెక్టుకు ఆయనే మార్గం సుగమం చేశారు
- రాయలసీమను రతనాలసీమగా చేస్తానంటూ పెద్దన్నగా సహకరిస్తానంటూ హామీనిచ్చారు
- ఇప్పుడేమో ప్రాజెక్టుపై మాట్లాడట్లేదంటూ మాపై బురద!
- ఈ ప్రాజెక్టుతో రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగితే ఆ పాపం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, హరీశ్‌రావుదే
- తెలంగాణ ప్రాజెక్టులకు ఏపీ నిరభ్యంతర పత్రం ఇవ్వాలి
- మోదీ వద్ద పలుకుబడి ఉన్నా బాబుకు అనుమతులు భ్రమే
- 'గోదావరి-బనకచర్ల'పై మీడియాతో సీఎం రేవంత్

హైదరాబాద్, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు పాపానికి పునాది వేసిందే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని.. రాష్ట్రానికి ఆయన తీరని ద్రోహం చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టుపై చర్చించేందుకు బు?ధవారం సచివాలయంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్రంలోని అన్ని పార్టీల లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. దానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్.. భేటీ ముగిశాక సచివాలయంలోనే ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గోదావరి బేసిన్‌లో తెలంగాణ ప్రాజెక్టులకు అన్యాయం, తీరని ద్రోహం జరిగితే.. ఆ విషయంలో శిక్షించి, ఉరి తీయాల్సింది కేసీఆర్, హరీశ్‌రావునేనని ధ్వజమెత్తారు. వారు ఏనాడూ తెలంగాణ ప్రయోజనాల కోసం కృషి చేయలేదని.. కాంట్రాక్టర్లు ఇచ్చే కమీషన్లకు కక్కుర్తిపడి, కుట్రలు చేశారని మండిపడ్డారు. ప్రాజెక్టుల విషయంలో సర్వపాపాలు చేసి, పాపాల భైరవులుగా మారి రాష్ట్రానికి అన్యాయం చేశారని దుయ్యబట్టారు. వారే ఇప్పుడు.. 'బనకచర్ల ప్రాజెక్టుపై సీఎం రేవంత్ మాట్లాడట్లేదు' అంటూ తనపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారంటూ నిప్పులు చెరిగారు. బనకచర్ల ప్రాజెక్టు గురించి ఏపీ శాసనసభలో సీఎం చంద్రబాబు మాట్లాడిన వెంటనే తాము కేంద్ర మంత్రిని కలిసి.. ఆ ప్రాజెక్టుతో తెలంగాణకు జరుగుతున్న అన్యాయంతో పాటు అన్ని వివరాలనూ తెలిపామని సీఎం చెప్పారు. దీనిపై కేంద్ర ఆర్థిక మంత్రితోనూ చర్చించామని.. ఇప్పటికే ఈ విషయంలో కేంద్ర జల్‌శక్తి మంత్రికి రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ లేఖలు రాశారని గుర్తుచేశారు. అఖిల పక్ష సమావేశం నిర్వహించడం వెనుక రాజకీయ ప్రేరేపిత అంశాలేవీ లేవన్న సీఎం.. భవిష్యత్ కార్యాచరణ, ప్రణాళికలపై ప్రతిపక్షాలను సూచనలు అడిగినట్టు తెలిపారు. రాజకీయ అంశాలకు అవకాశం ఇవ్వకూడదని భావించే.. ఈ భేటీకి కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌తో పాటు ఎంఐఎం, బీఆర్ఎస్ పార్లమెంటు సభ్యులను ఆహ్వానించామన్నారు.ఆ సమావేశంలో చర్చించిన పలు విషయాలను ప్రజల ముందు ఉంచాల్సిన బాధ్యత తనపై ఉందని సీఎం పేర్కొన్నారు. "గోదావరి, కృష్ణా జలాలకు సంబంధించి 2016 సెప్టెంబరు 21న నాటి కేంద్ర జలశక్తి మంత్రి ఉమాభారతి అధ్యక్షతన జలశక్తిభవన్, న్యూఢిల్లీలో సమావేశం నిర్వహించారు. ఆందులో అప్పటి సీఎంలు కేసీఆర్, చంద్రబాబుతో పాటు రెండు రాష్ట్రాల మంత్రులు హరీశ్‌రావు, దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ఆ సమావేశంలో గోదావరి, కృష్ణా నదీ యాజమాన్య బోర్డుల నిర్వహణ, ప్రాజెక్టుల నిర్మాణాలపై, అనుమతులపై సుదీర్ఘంగా చర్చించారు. 8 పేజీలతో సమావేశం వివరాలను నమోదుచేశారు. అందులో 6వ పేజీలోని రెండో పేరాలో పేర్కొన్న దాని ప్రకారం "గోదావరి జలాల్లో 3వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయి. కృష్ణా బేసిన్‌లో నిర్మించుకునే ప్రాజెక్టులకు 1000 టీఎంసీల అవసరం ఉంది. గోదావరి బేసిన్ నుంచి కృష్ణా బేసిన్‌కు నీటిని తరలించుకోవడం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చ"ని పేర్కొన్నారు. అంటే గోదావరిలో 3వేల టీఎంసీలు వృథా అవుతున్నాయి, వాటిని కృష్ణా పరీవాహక ప్రాంతానికి తరలించి తద్వారా రాయలసీమకు నీళ్లు ఇవ్వాలనే విషయానికి పునాది పడింది అప్పుడే. ఇది అధికారిక సమావేశంలో చెప్పిన విషయం. ఈ విషయం అప్పటి మంత్రి హరీశ్‌కు తెలియదనడం కరెక్ట్‌కాదు. ఈ వివరాలను హరీశ్‌కు పంపుతా" అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. అయితే ఆ తరువాత.. కేసీఆర్, చంద్రబాబుల మధ్య ఉన్న వైరాలు, అంతరాల వల్ల అది కార్యరూపం దాల్చలేదన్నారు. 2019లో ఏపీలో జగన్ సీఎం అయ్యాక.. తెలంగాణలో కేసీఆర్ రెండోసారి సీఎంగా బాధ్యతలు చేపట్టాక.. వారిద్దరూ 2019 జూన్ 28, ఆగస్టు, సెప్టెంబరు, మళ్లీ ఆ తరువాత ఏడాది ఆగస్టు నెలల్లో.. మొత్తం నాలుగు సార్లు భేటీ అయ్యారని, ఆ సమావేశాల్లోనే జలబంధం ఏర్పడిందని రేవంత్ వ్యాఖ్యానించారు.

## సామాన్యులకు అందుబాటులోకి ఇసుక: వివేక్

- గనులు, కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతల స్వీకరణ



**హైదరాబాద్, జూన్ 18:** రాష్ట్రంలో సామాన్యులకు ఇసుకను అందు బాటులో ఉంచడానికి ఒక పటిష్ఠమైన పాలసీని రూపొందిస్తామని మంత్రి జి.వివేక్ వెంకటస్వామి అన్నారు. కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రిగా సచివాల యంలో బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక సంక్షేమంతో పాటు, గనుల శాఖకు సంబంధించి రాబడి వృద్ధి కార్యక్రమాలను పటిష్ఠంగా చేపడతామని తెలిపారు. తనకు కార్మిక శాఖను కేటాయించడంపై సంతోషం వ్యక్తం చేశారు. తన తండ్రి నిర్వహించిన కార్మిక శాఖను తనకు కేటాయించినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. టాటా టెక్నాలజీసతో కలిసి రాష్ట్రంలోని ఐటీఐల్లో రూ.2,076కోట్ల వ్యయంతో 46అడ్వాన్స్‌డ్ కోర్సులను ప్రారంభిస్తు న్నామని తెలిపారు. సంబంధిత ఫైలుపై మంత్రి తొలి సంతకం చేశారు.

## రేవంత్‌రెడ్డి పేపర్ టైగర్: కవిత



**హైదరాబాద్, జూన్ 18:** నల్లమల పులిబిడ్డనంటూ గొప్పగా చెప్పు కొనే.. రేవంత్‌రెడ్డి ఆ ప్రాంతానికి నష్టం కలిగించేలా ఏపీ జల దోపిడీకి పాల్పడు తుంటే బనకచర్ల ప్రాజెక్టుపై ఎందుకు మాట్లాడడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. తెలంగాణకు నష్టం జరుగుతున్నా పట్టించుకోని ఆయన పులిబిడ్డ కాదు.. కేవలం పేపర్ టైగర్ మాత్రమేనని విమర్శించారు. బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకునేందుకు సుప్రీంకోర్టును ఆశ్రయిస్తా మని వెల్లడించారు. గోదావరి జలాలను తరలించుకు వెళ్లేందుకు కేసీఆర్ ఒప్పుకొన్నారని ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు.

# ఘనంగా జననేత నూకల బాల్ రెడ్డి జన్మదిన వేడుకలు



**బచ్చన్నపేట జూన్ 18 తొలి సమయం న్యూస్** ప్రజా నాయకుడు, జననేత, బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో కేకులు కట్ చేసి శాలువలతో సన్మానించి పుష్పగుచ్చం అందించి టపాసులు పేల్చి అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా కొమురవెల్లి మల్లన్న ను దర్శించుకుని ప్రత్యేక మొక్కులు చెల్లించారు. అనంతరం నాయకులతో కలిసి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తల నాయకుల అభిమానం గొప్పదని, వారితో ఎప్పటికీ ఇలాగే జన్మదిన వేడుకలు జరుపుకుంటానని ఎప్పటికీ అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందే విధంగా కృషి చేస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో మండలంలో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి, విజయ పథకాన్ని ఎగరేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి సి సి మెంబర్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, జనగాం జిల్లా కార్యదర్శి చిర్రా హనుమంత రెడ్డి, బచ్చన్నపేట మండల ఉపాధ్యక్షులు మట్టి బాలరాజు ,మండల యూత్ ప్రెసిడెంట్ ఎద్దు హరీష్, మాజీ ఎంపీటీసీ నీలా రమేష్, మండల కోశాధికారి ఉపేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ నల్ల మహేందర్, మ్యాకల రమేష్, కొండ స్వామి ప్రచార కార్యదర్శి రంగు అశోక్, చెవుల రాజేష్, అఖిల్ మాల,వద్ది ఎల్లయ్య చింతల కర్ణాకర్, గంగారబోయిన ఐలయ్య,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన పోతుల రాములు యాదవ్

**బచ్చన్నపేట జూన్ 18 తొలి సమయం న్యూస్** మండలం ,పోచన్నపేట గ్రామంలో నిరుపేద కుటుంబాలకు, మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు, సామాజికవేత్త పోతుల రాముల యాదవ్ మరో కుటుంబానికి అండగా నిలిచారు. ఇటీవల మృతి చెందిన నూనె. పోచమ్మ కుటుంబానికి, కొరిమి రామయ్య కుటుంబానికి ఆర్థిక సాయం ఒక్కొక్క కుటుంబానికి రూపాయలు 5000 రూపాయలు ఆర్థిక సహాయంగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలను ఆదుకోవడంలోనే అసలైన సంతృప్తి ఉందని రానున్న రోజుల్లో గ్రామంలో నిరుపేద కుటుంబాలకు మరింత సేవా కార్యక్రమాలు చేయడానికి ముందు ఉంటానని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న మా ఇంటికి వచ్చి ఆర్థిక సాయం అందించిన పోతుల రాములు యాదవ్ గారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు రామచంద్ర . బుడిగే. వస్పరి. నరసింహులు. శ్రీపతి అనిల్ కుమార్. కోక్కల కొండ. లింగయ్య. నీల పాపయ్య. కోక్కల కొండ. సిద్దయ్య. బోయిని నరసయ్య. గుండాని. సిద్ధులు. మామిడి ఐలయ్య. గద్ద సత్యనారాయణ. కొప్పు నర్సింలు. నూనె మల్లయ్య. నూనె ఎల్లయ్య మన రాసి



నరసయ్య. నూనె కిష్టమ్మ నూనె ఎల్లమ్మ పోచయ్య పెద్దమనిషి మల్లయ్య. పేర్ల సాయిలు. మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ

## నిరుపేదల సొంతింటి కల నెరవేరుతున్న వేళ



**బచ్చన్నపేట జూన్ 18 తొలి సమయం న్యూస్** నిరుపేదల ఇంటికలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న అన్నారు. జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండలం, కట్కూర్ గ్రామంలో పలువురి ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇల్లు నిర్మాణానికి భూమి పూజ చేసి ముగ్గు పోయడం జరిగింది. ఈ సందర్భంగా చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లా నాగుల శ్వేతా వెంకన్న మాట్లాడుతూ గత పది సంవత్సరాల లో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ఒక్క నిరుపేద కుటుంబాలకు కూడా ఇల్లు ఇవ్వలేకపోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం నిరుపేదల ఇంటికలను నెరవేరుస్తుందని ఇది నిదర్శనం అని అన్నారు. చెప్పిన విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందని, రైతుల కోసం రైతు భరోసా నిధులను విడుదల చేసిందని తెలియజేశారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు., ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసంలో పాల్గొన్న కలెక్టర్ డాక్టర్ సత్య శారద

## మధ్యాహ్న భోజన నాణ్యత పరిశీలన - బడిబాటలో విద్యార్థుల నమోదు పరిశీలించిన కలెక్టర్

**తొలి సమయం వరంగల్ జూన్ 18** తల్లితండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా బడికి పంపించాలని, విద్యతోనే గౌరవం సాధ్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు .బుధవారం ఖిలా వరంగల్ మండలంలోని కరీమాబాద్, మధ్య కోటలలో గల ప్రభుత్వ ప్రాథమిక,ఉన్నత పాఠశాలలను కలెక్టర్ సందర్శించారు. హాజరు పట్టికలు, రిజిస్టర్లు, తరగతి గదులను పరిశీలించారు కరీమాబాద్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమానికి కలెక్టర్ హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు ఖిలా వరంగల్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 800 మంది చిన్నారులను చేర్పించామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మమేకమై వారి సమస్యలు తెలుసుకోవడంతో పాటు వారి చదువు సామర్థ్యాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను స్వయంగా పరిశీలించిన కలెక్టర్ మధ్యాహ్న భోజన పథకం స్కూళ్లలో మెనూ ప్రకారం ఇస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అందిస్తున్న మధ్యాహ్న భోజనం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యార్థులకు గుణాత్మక విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్న సౌకర్యాలువినియోగించుకుని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలన్నారు. నూతన మెను ప్రకారం పిల్లలకు పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. ఆర్టిఫిషియల్



ఇంటలిజెన్స్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో బోధిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ఉచితంగా బుక్స్ నోట్ బుక్స్ యూనిఫార్మ్స్ ఇస్తోందని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.నాదర్ యాదవ్, డి ఈ ఓ జ్ఞానేశ్వర్, ఎం ఈ ఓ ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పు చేసిన పోలీసు అధికారులను తప్పించాలి- ఎర్రబెల్లి ప్రదీప్ రావు

**తొలి సమయం వరంగల్ జూన్ 18**

ఓ సిటీ ఎర్రబెల్లి ప్రదీప్ రావు క్యాంప్ కార్యాలయం



ఏ పదవి లేకున్నా మంత్రి భర్త హోదాలో కొండా మురళీధర్ రావుకు ఏసీపీతో సహా పోలీసులు రక్షణ వలయంగా సేవలు అందించడానికి బిజెపి రాష్ట్ర పార్టీ కమిటీ సభ్యుడు వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఖండించారు.ఇటీవల మురళీధర్ రావు వరంగల్ లో పలు అధికారిక కార్యక్రమాలతో పాటు వివాహ విందులు, వినోదాలకు వెళ్ళినప్పుడు వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ తో పాటు మిల్స్ కాలనీ, ఇంతేజార్ గంజ్ మట్టేవాడ సీఐ లతోపాటు ఎస్సైలు పోలీస్ సిబ్బంది ఎస్కార్టు వెళ్లడాన్ని తప్పుపట్టారు. పోలీసుల పొరపాటును గుర్తించి వరంగల్ సి పి సన్ ప్రీత్ సింగ్ గారు ఏసీపీ నందిరాం నాయక్ తోపాటు పోలీసులకు షోకాజ్ నోటీస్ ఇవ్వడాన్ని స్వాగతించారు షోకాజ్ నోటీస్ తో సరిపుచ్చకుండా తప్పు చేసిన వారిని విధుల నుంచి తప్పించాలని. ఏసీపీ నందిరాం నాయక్ తోపాటు బాధ్యులందరినీ తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు కానిపక్షంలో బీజేపీ పార్టీ పక్షాన ఆందోళన చేపడతామని స్పష్టం చేశారు.. ఎర్రబెల్లి ప్రదీప్ రావు క్యాంపు కార్యాలయం వరంగల్ తూర్పు నియోజకవర్గం.

# ఏసీబీ చిక్కిన అవినీతి (విద్యుత్ అధికారి )చేప

**తొలి సమయం, మహబూబాబాద్ జూన్ 18:**



జిల్లా కేంద్రం లోని గోపాలపురం కాలనీలో విద్యుత్ జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ నరేష్ ఇంటిపై ఏసీబీ అధికారులు తప్పులు చేశారు 80 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుపడ్డారు ఇంకా విచారణ కొనసాగుతోంది అనేక అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి అని సమాచారం

## రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సిఎస్ రామకృష్ణ రావులను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**తొలి సమయం వరంగల్ జూన్ 18**



హనుమకొండ: రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ఇటీవల హనుమకొండ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన స్నేహ శబరీష్ బుధవారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మొక్కను అందజేశారు. అదేవిధంగా సచివాలయంలోని సిఎస్ ఛాంబర్ లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావును జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి బాధ్యత జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**తొలి సమయం వరంగల్ జూన్ 18**

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన ప్రతిఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, జిల్లా టాస్క్‌ఫోర్స్ సమావేశం కలెక్టరేట్‌లో బుధవారం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల డ్రాప్ అవుట్స్‌పై దృష్టి సారించాలన్నారు. ఇటుకల పరిశ్రమ, బీడి, చిన్నతరహా పరిశ్రమలు, దుకాణాలు తనిఖీచేసి బాల కార్మికులను గుర్తించాలన్నారు. హార్వెస్టింగ్ పనుల్లో తనిఖీ నిర్వహించాలని సూచించారు.బాల కార్మికుల చట్టం, 1986, జేజే చట్టం మరియు భారతీయ న్యాయ సంహిత (%దీచీ%), 2023 కింద బాల కార్మికులను నియమించిన యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.బాల కార్మికుల నిర్మూలనకు కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని కమిటీ సభ్యులను ఆదేశించారు.జిల్లాలో చైల్డ్‌లేబర్ విజిలెన్స్ గ్రూపును ఏర్పాటు చేయాలని సూచించారు. బడి బయట ఉన్న బాలలను గుర్తించటం, వీధి బాలలుగా, బాల కార్మికులుగా ఉన్న బాలలను రక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో కార్మిక శాఖ ఉప కమిషనర్ నారాయణ స్వామి, డిఆర్డిఓ కౌసల్యాదేవి, డీఈఓ జ్ఞానేశ్వర్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర బీసీ ప్రజా సంఘం అధ్యక్షుడు నాయిని భరత్ మాట్లాడుతూ కొండా దంపతులపై అనుచితంగా ఎవరు వ్యవహరించిన బీసీల తిరుగుబాటు



**తొలి సమయం వరంగల్ జూన్ 18**

వరంగల్ రత్న హోటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో నాయిని భరత్.తెలంగాణ రాష్ట్ర మంత్రిగా వ్యవహరిస్తున్నా మంతికొండ సురేఖ ఒక బీసీ మహిళ కావడం మా అదృష్టంగా భావిస్తున్నాము కొండా దంపతులపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్న అగ్రవర్ణాలకు హెచ్చరిక కొండా దంపతులపై అనుచితంగా ఎవరు వ్యవహరించిన బీసీల తిరుగుబాటు ఉంటుంది.ప్రజాధరణలో కొండా మురళి అగ్రస్థానంలో ఉండటాన్ని అగ్రవర్ణాలు ఓర్చుకోవడం లేదు.కొండా మురళీధర్ గారికి ఎస్కార్ట్ నియమించిన విషయంలో పోలీసులకు దగ్గరుండి నోటీసులను ఇప్పించిన నాయకులు ఎవరు కొండా దంపతుల ఎదుగుదలపై ఓర్వలేక ప్రతి విషయాన్ని భూతద్దం పెట్టి చూస్తూ కొంతమంది అగ్ర నాయకులు అధిష్టానానికి తప్పుడు ఫిర్యాదులు చేస చేస్తున్నారుఊ మాటకొస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరునికి ఏ పదవి ఉందని సెక్యూరిటీని ఏర్పాటు చేశారు.వేం నరేందర్ రెడ్డి సోదరునికి కూడా అధికారిక ఎస్కార్ట్ నియమించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశం ఏంటి.అలాగే రాష్ట్రంలో ప్రస్తుతం ఎంతోమంది నాయకులకు ఎలాంటి పదవులు లేకుండా ప్రోటోకాల్ ఇవ్వడం లేదా.ఈ సందర్భంగా బిసి కుల బాంధవులంతా ఈ విషయంలో ఏకం కావాలని పిలుపునిస్తున్న తప్పనిసరిగా మన బీసీ ల ఐక్యతను చాటుకోవాలి..

# రైతు భరోసా నిధులను సద్వినియోగం చేసుకోవాలి

**మండలంలో అర్హులైన రైతులు 6090 మందిలి - రైతు భరోసా పథకం నిధులు రూ. 6,57,98,575/-**

**మండల వ్యవసాయ అధికారిణి జి.నర్మద**



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ జూన్ 18**

సుజాతనగర్, మండలం తెలంగాణ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న రైతు భరోసా పథకం నిధులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి జి నర్మద అన్నారు. బుధవారం స్థానిక మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.... సుజాతనగర్ మండల పరిధిలో రైతు భరోసా పథకం కింద 6090 మంది రైతులకు రైతుబంధు నగదు చెల్లింపునకు వ్యవసాయ శాఖ ఆన్లైన్ చేసిన రైతుల వివరాలను ట్రెజరీకి అందించామని తెలిపారు. ఈ ఆన్లైన్ చేసిన 6,090 మంది రైతులకు రూ. 6,57, 98,575/- ల నగదు రైతులకు చెల్లింపునకు బిల్లులు ట్రెజరీకి పంపించడం జరిగిందని తెలిపారు. ఈ రైతు భరోసా పథకం కింద నగదు రైతు ఖాతాలో త్వరలో జమ అవుతాయని తెలిపారు. రైతు ఖాతాలో జమ అయిన తమ నగదును వ్యవసాయ అవసరాలకు సద్వినియోగం చేసుకోవాలని, తెలంగాణ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా పథకం కింద ఇస్తున్న ఈ నగదును విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు వంటి వ్యవసాయ ముందస్తు పెట్టుబడుల కోసం సద్వినియోగం చేసుకొని, ఆర్థిక భరోసా పొందాలని సూచించారు. రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా తమ పంటలను విత్తుకోవాలని, చీడపీడల నివారణకు ఉపయోగపడే సరైన విత్తనాలను ఎంచుకొని, అధిక దిగుబడులు పొంది ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఆమె ఆకాంక్షించారు. రైతు ఆర్థిక భరోసా దేశాభివృద్ధికి వెన్నెముకని, రైతులు తెలంగాణ ప్రభుత్వం అందించే రైతు భరోసా నిధులను సద్వినియోగం చేసుకోవాలని మరోసారి కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గుండాల మండలం దామరతోగులో పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్

**దామెరతోగు,నేతకాని గుంపు ఆదివాసీ ప్రజలకు దోమతెరలను పంపిణీ చేసిన గుండాల పోలీసులు**



తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 18 జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు గుండాల మండలంలోని దామెరతోగు గ్రామంలో నేతకాని గుంపులో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ జి.నరేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ ప్రజలు మావో యిస్టులకు ఎట్టి పరిస్థితుల్లో సహకరించవద్దని తెలిపారు.ప్రజలు ప్రభుత్వానికి సహకరిస్తూ అభివృద్ధి దిశగా పయనించాలని తెలిపినారు.అభివృద్ధిని అడ్డుకునే మావోయిస్టులకు సహకరించవద్దని తెలిపారు.మా వోయిస్టులవి కాలం చెల్లిన సిద్ధాంతాలని తెలిపినారు. ఇల్లందు డిఎస్పి చంద్రభాను మాట్లాడుతూ యువత, పిల్లలు విద్య ద్వారానే ఉన్నత స్థానాలకు చేరుకుం టారని తెలిపారు. అసాంఘీక శక్తులకు సహకరించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేస్తూ అనవసరంగా కేసులు,జైలు పాలు కావద్దని సూచించారు. వర్షాకాలంలో తమ ఇండ్ల చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అధికంగా మురుగు నీరు చేరడం వలన దోమలు అధికమై డెంగ్యూ, మలేరియా,టైఫాయిడ్ వంటి విషపూరిత జ్వరాల బారిన పడే అవకాశం ఉందని అధికారులు సూచించారు.అనంతరం అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ మరియు డిఎస్పి చంద్రబాను తమ చేతుల మీదుగా అక్కడ నివసించే ప్రజలకు 50 దోమ తెరలను పంపిణీ చేశారు.పిల్లలకు నోట్ బుక్స్,పెన్నులు పంచారు.మొబైల్ నెట్వర్క్ సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు.దోమతెరల పంపిణీకి సహకరించిన ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ మెంబర్ పాషా ను అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో గుండాల సీఐ రవీందర్,ఎస్సై రవూఫ్ గుండాల పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

**ఏజే రమేష్ సిఐటియు జిల్లా కార్యదర్శి**




**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,భద్రాచలం జూన్ 18**

కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలను ఖండిస్తూ జూలై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ కోరారు. బుధవారం స్థానిక చంద్రరావు భవనంలో జరిగిన సిఐటియు భద్రాచల పట్టణ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి సిఐటియు పట్టణ నాయకులు కొలగాని రమేష్ అధ్యక్షత . వహించగా ఏ జె. రమేష్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తీసుకు వస్తున్న నాలుగు లేబర్ కోడ్లలో భాగంగా ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం 12 గంటల పని విధానాన్ని తీసుకువ చ్చిందని, ఈ కోడ్లు అమలులోకి వస్తే ఉద్యోగులకు కార్మికులకు కనీస భద్రత ఉండదని కాబట్టి ఈ నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ దేశ వ్యాప్త సమ్మెలో అనేక కార్మిక ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో జరుగుతుందని చెప్పారు. ఈ సమ్మె జయప్రదం కోసం ఉద్యోగులు కార్మికులలో పారిశ్రామిక ప్రాంతాలలో విస్తృతమైన ప్రచారం నిర్వహించాలని ఏ. జె. రమేష్ కోరారు. ఈ సమావేశంలో సిఐటియు పట్టణ అధ్యక్షుడు కే బ్రహ్మాచారి, జిల్లా కోశాధికారి శ్రీమతి జి పద్మ, సిఐటియు భద్రాచల పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు ప్రసంగించారు. ఈ సమావేశంలో పి సంతోష్ కుమార్, ఎన్ నాగరాజు, ఎస్ అజయ్ కుమార్, డి రామకృష్ణ, కే ప్రతాప్, చంటి, ఎన్ వెంకటలక్ష్మి, పి శివమ్మ, యు రమా, ఎన్ సంతోష్, పి బాల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 29న సిపిఐ పట్టణ మహాసభను జయప్రదం చేయండి

**తోలిసమయం , ఇల్లందు.జూన్, 18.**

ఇల్లందు : ఈనెల 29న ఇల్లందు 24 ఏరియా సింగరేణి కమ్యూనిటీ హాల్ నందు నిర్వహించ తలపెట్టిన సిపిఐ పట్టణ మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మిర్యాల రంగయ్య, కే సారయ్య పిలుపునిచ్చారు. పట్టణంలోని విఠల్ రావు భవన్ లో బుధవారం ఏర్పాటైన సన్నాహక సమావేశంలో మాట్లాడారు. ఈ మూడు సంవత్సరాల కాలంలో సిపిఐ పోరాటాలు, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలను చర్చించి తగు సూచనలు,సలహాలు అందించారు. ఇటీవల కాలంలో అమరులైన సిపిఐ నాయకులకు, ఆపరేషన్ కగార్ లో మృతి చెందిన మావోయిస్టులకు సంతాపం వ్యక్తం చేశారు. అధికార పార్టీతో మిత్రపక్షంగా ఉన్నప్పటికీ ప్రజా సమస్యలపై నిత్యం పోరాడతామని పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో సిపిఐ ముఖ్యపాత్ర పోషించిందనీ గుర్తు చేశారు . నాటి నుంచి నేటి వరకు పేద ప్రజల పక్షాన, కార్మిక కర్షక సబ్బండ వర్గాల శ్రేయస్సు కోసం పాటుపడే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. పేదల పక్షాన ఇండ్ల స్థలాలు, భూ పోరాటాలు నిర్వహించాలని, నిరుపేదలకు సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందే విధంగా చూడాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈనెల 29న జరిగే పట్టణ మహాసభకు సిపిఐ కార్యకర్తలు, పార్టీ అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవరకొండ శంకర్, పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమాగాని హరీష్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాస శ్రీనివాస్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కుమ్మరి రవీందర్, బొల్లి కొమరయ్య, సదానందం, సిపిఐ మహిళ నాయకురాలు చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పత్రాలు అందజేత



**తొలి సమయం దంతాలపల్లి జూన్ 18**

దంతాలపల్లి మండలం బొడ్లాడ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయడం జరిగినది. బొడ్లడా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాదారబోయిన నాగన్న గారి ఆధ్వర్యంలో లబ్ధిదారులు కొత్తపల్లి సునీత గోనెల రేణుక గారికి మంజూరు పత్రాలను పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హౌసింగ్ %రాజు% గారు మరియు దంతలపల్లి మండల నాయకులు పొన్నోటి బాలాజీ డోర్నకల్ నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు పొడుపుకంటి హరికృష్ణ మరిపెడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ బొడ్డుపల్లి వెంకన్న మండల యూత్ నాయకులు బోడపట్ల సతీష్ కొత్తపల్లి క్రాంతికుమార్ పాల్గొని కొబ్బరికాయ కొట్టి ఇంటికి ముగ్గు పోయడం జరిగింది.ఈ సందర్భంగా లబ్ధిదారులు డోర్నకల్ %మీరా%,డిప్యూటీ స్పీకర్ రాంచంద్రు నాయక్ గారికి మహబూబాబాద్ ఎంపీ, %మీరా%గారికి, సీఎం రేవంత్ రెడ్డి గారికి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా నాయకుడు ఎమ్మెల్యే కోలుకోవాలని సమ్మక్క, సారక్కలకు ప్రత్యేక మొక్కులు



**బచ్చన్నపేట జూన్ 18 తొలి సమయం న్యూస్**

ప్రజా నాయకుడు ఆపద బంధువుడు జనగామ అభివృద్ధి ప్రదాత జనగామ ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని,సమ్మక్క సారక్క అమ్మవార్ల ఆశీర్వాదం ఉండాలి అని మేడారంలో బచ్చన్నపేట మండల ఎంపీటీసీల పోరం మండల మాజీ అధ్యక్షుడు దూడల కనకయ్య గౌడ్ కొబ్బరికాయలు కొట్టి, మొక్కులు చెల్లించారు. అమ్మవారిని దర్శించుకుని, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకొని ప్రజల్లోకి రావాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి ,యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## 100 రోజుల ప్రణాళికలో భాగంగా స్కూల్ విద్యార్థులకు క్విజ్ పోటీలు



**తోలిసమయం , ఇల్లందు.జూన్, 18.**

ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో వంద రోజుల ప్రణాళికలో భాగంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా... విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించడం జరిగింది. తడి చెత్త పొడి చెత్త వేరు చేయుట, హోమ్ కంపోస్టింగ్, నిషేధిత ప్లాస్టిక్ ను వాడకుండా మొదలగు అంశాలపై పిల్లలకు మొదట వివరించడం జరిగింది. తర్వాత సాధారణ అంశాల మీద క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## నిజామాబాదులో జరుగు టియు సిఐ మహాసభలను జయప్రదం చేయండి



**తోలిసమయం, ఇల్లందు.జూన్, 18.**

జూన్ 21,22 తేదీలలో నిజామాబాద్ లో జరుగు టి యు సి ఐ మహాసభలు జయప్రదం చేయాలని ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు సెంటర్లలో కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు శేషయ్య, వీరన్న బ్రాంచ్ కార్యదర్శి కొత్తపల్లి రఘు ఏరియా కమిటీ నాయకులు పిల్లి మల్లేష్ పాల్గొన్నారు

## హకీంపేట స్పోర్ట్ స్కూల్ సెలక్షన్ కార్యక్రమంలో పాల్గొన్న ఏఎంసి చైర్మెన్ బానోత్ రాంబాబు



**తోలిసమయం, ఇల్లందు.జూన్, 18.**

విధ్యార్ధులలో మానసిక స్థైర్యాన్ని పెంపొదించేందుకు,నైపుణ్యా భివృద్ధిని పెంచేందుకు,విధ్యార్ధులలో దాగివున్న క్రీడా నైపుణ్యతను వెలికి తిసేందుకు ఈ రోజు సింగరేణి స్కూల్ గ్రౌండ్ లో హకీం పేట్ స్పోర్ట్స్ స్కూల్ వారు నిర్వహించిన సెలక్షన్స్ ను స్థానిక ఎం. ఈ. ఓ తో కలిసి ప్రారంభించిన ఇల్లందు వ్యవసాయ మర్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు,సింగరేణి స్కూల్ స్టాఫ్ తదితరులు పాల్గోన్నారు

## పోలీస్ కీర్తి ప్రతిష్టలకు భంగం కలిగించే విధంగా వ్యవహరించవద్దు

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**తొలి సమయం వరంగల్ జూన్ 18**



పోలీస్ కీర్తి ప్రతిష్టలకు భంగం కలిగించే రీతిలో వ్యవహరిం చవద్దని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. హన్మకొండ, సుబేదారి, ఏనుమా ముల పోలీస్ స్టేషన్లతో పాటు సిసిస్, టాస్క్ ఫోర్స్, యాంటీ డ్రగ్స్ విభాగాల్లో నూతన ఇన్స్ స్పెక్టర్లు బాధ్యతలు చేపట్టిన శివకుమార్, రంజిత్, రాఘవేందర్, సత్యనారాయణ, సతీష్ లు వరంగల్ పోలీస్ కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అప్పగించిన పనులను సమర్ధవంతంగా పనిచేయడంతో పాటు పోలీసులకు వద్దకు వెళ్తే న్యాయం జరుగుతుందని నమ్మకాన్ని పెంచాలని సీపీ తెలిపారు.

# ఉద్యమకారులు, నిరుద్యోగులతో చెలగాటం ఆడొద్దు

**ఉద్యమకారులకు ఇచ్చిన మాటను ప్రభుత్వం నెరవేర్చాలి**

**జస్టిస్ చంద్రకుమార్**

**ప్రజాస్వామ్య తెలంగాణ కోసం మరో ఉద్యమం చేయాలి**

**పాశం యాదగిరి**



**తొలి సమయం వరంగల్ జూన్ 18:**

తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించి ఎన్నో త్యాగాలు చేసిన తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, ఉద్యమకారులు, నిరుద్యోగులతో చెలగాటం నిప్పుతో చెలగాటం ఆడినట్లు అవుతుందని జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బుధవారం ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సాధించుకన్న తెలంగాణలో ఉద్యమకారులు ఎన్నో కష్టాలు పడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టోలో పొందుపరచిన అంశాలైన ఉద్యమకారులను గుర్తించి వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వడం, విద్యార్థులు, ఉద్యమకారులపై కేసులను ఎత్తివేయాలని, అమరుల కుటుంబాలకు ఉద్యోగంతో పాటు 25 వేల రూపాయల పెన్షన్ ఇవ్వడం కోసం వెంటనే ప్రకియ ప్రారంభించాలని అన్నారు. ఉద్యమకారుల గుర్తింపు కోసం చట్టబద్ధమైన కమిటీని నియమించి మార్గదర్శకాలను ప్రకించాలని, భౌతికంగా నష్టపోయిన వారికి, ఉద్యోగ అర్హత వయసు కోల్పోయిన వారికి ఉపాధి కల్పించాలని, ఉద్యమకారులకు 25 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించి ఆరోగ్య భద్రత కల్పించాలని, ఉద్యమకారులకు బస్సుల్లో, రైళ్లలో ఉచిత ప్రయాణం కల్పించాలని, స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం, ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వానికి సూచించారు. ప్రపంచంలో ఎక్కడైనా స్వేచ్ఛ, స్వాతంత్రం, వెలుగు లభించిందంటే ఉద్యమకారుల పోరాటాలు, త్యాగాల వల్లనేనని అలాంటి ఉద్యకారులను ఆదుకోవడంలో ప్రభుత్వం అలసత్వం వీడాలని అన్నారు. ఉద్యమకారుల ఆకాంక్షలు సాధించుకోవడానికి మరో ఉద్యమానికి తెలంగాణ ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ న్యాయవాది పాశం యాదగిరి, అరుణోదయ విమలక్క, సాంస్కృతిక సమాఖ్య చైర్మన్ వెన్నెల గద్దర్ మాట్లాడుతూ తెలంగాణ వస్తె ప్రజల జీవితాలు బాగుపడుతాయని నక్సలైట్లు ప్రాణ త్యాగాలు చేశారని, ఎన్నో ఉద్యమాలు జరిగాయని, తెలంగాణలో నేటికి భూ పంపిణీ జరగలేదని, ఫార్మా కంపెనీల, కాలుష్యం ఆగలేదని, ఓపెన్ కాస్ట్ ల విధ్వంసం ఆగలేదని, ఆధిపత్య వర్గాల దోపిడీ ఆగలేదని అన్నారు. గద్దర్, మారోజు వీరన్న లాంటి త్యాగధనులు కలలు కన్నా తెలంగాణ కోసం ఉద్యమకారులు మరో ప్రజాస్వామిక ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఉద్యమకారులు ఉద్యమాలతో పాటు రాజకీయ యుద్ధానికి సిద్ధం కావాలని, రాజకీయ అధికారం ద్వారానే ప్రజలకు నిజమైన స్వేచ్ఛ, స్వాతంత్రాలు లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమానికి న్యాయవాది సామాజిక తెలంగాణ ఫ్రంట్ అధ్యక్షులు వెన్నపూజ పరుషరాజు స్వాగత వచనాలు పలుకగా వివిధ సంఘాల నాయకులు బత్తుల సిద్ధేశ్వర్లు, పసునూరి రవీందర్, మన్నారం నాగరాజు, పటేల్ వనజ, ఏటిగడ్డ అరుణ, అంబు రాథోడ్, బుల్లెట్ వెంకన్న, రఫీ, డాక్టర్ చీమ శ్రీనివాస్, గోధుముల కుమారస్వామి, చాపర్తి కుమార్ గాడ్గే, సోహర బేగం, కోలా జనార్దన్ గౌడ్, రామగిరి ప్రకాష్, సింగారపు అరుణ, కొంగర నరహరి, పోత సునీత, మందల వరలక్ష్మి, దురిశెట్టి వెంకటలక్ష్మి, తాటికొండ సద్గుణ, సాదం రాజన్న, సుజ్జి, సాయిరాం, కేడెల ప్రసాద్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ పాలనలో దేశం పురోగమిస్తోంది

**కోనరావుపేటబీజూన్.** ప్రధాని మోడీ పాలనలో దేశం పురోగమిస్తుందని బిజెపి మండల అధ్యక్షుడు మీరియాల్కర్ బాలాజీ అన్నారు. కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో 11 ఏళ్ల మోడీ పాలన లో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రధాని మోడీ ప్రపంచ దేశాలకు భారతదేశం ఒక రోల్ మోడల్ గా చేశారన్నారు. ప్రజలంతా మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, ప్రపంచమే మోడీ వైపు చూస్తుందన్నారు. పేదల అభివృద్ధి లక్ష్యంగా ప్రధాని మోడీ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. ఈ సందర్భంగా కరపత్రాలతో మోడీ పాలనపై ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సురేష్ గౌడ్, బొల్లారం తిరుపతి,బర్కాం రమేష్ రావు, కృష్ణస్వామి,లోకుర్తి శంకర్, జిన్న రమేష్,పరశురాములు, వేణు,అభి,అమృత,రవి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లా బూత్ స్థాయి మహిళా మీటింగ్

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి



**తొలి సమయం తొర్రూరు జూన్ 18**

తొర్రూరు బ్లాక్ మహిళ అధ్యక్షురాలు పింగలి ఉష ఆధ్వర్యంలో తొర్రురు పట్టణంలో మహబూబాబాద్ జిల్లా స్థాయిలో నిర్వహించిన బూత్ స్థాయి మహిళా మీటింగ్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నునవత్ రాధ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.. పెద్ద సంఖ్యలో మహిళా కార్యకర్తలు పాల్గొన్న ఈ మీటింగ్‌లో నాయకురాళ్లు రాజకీయ చైతన్యం, పార్టీలో మహిళల పాత్ర, బూత్ స్థాయి లో చురుకైన కార్యకలాపాల గురించి చర్చించారు. .ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. .ఈ రోజు మహిళలు బూత్ స్థాయిలో పాలిటిక్స్‌లో భాగమవుతున్న తీరును చూసి గర్వపడుతున్నాను. మనం ఒకటిగా ఉంటేనే పార్టీ బలపడుతుంది. గ్రామస్థాయిలో ఉన్న ప్రతి మహిళా కార్యకర్త ఓ మార్పు సాధించగల శక్తి. మహిళలు ఆత్మవిశ్వాసంతో పనిచేస్తే ఎన్నికల ఫలితాలు మన చేతుల్లోనే ఉంటాయి. కాంగ్రెస్ పార్టీ మహిళల సాధికారతకు పునాది వేసిన పార్టీ. ఆ దిశగా మనందరం చైతన్యవంతంగా ముందుకు సాగాలి అని అన్నారు..టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ .కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మహిళల అభివృద్ధికి కట్టుబడి ఉంది. బూత్ స్థాయి మహిళా కార్యకర్తలు పార్టీకి బలమైన పునాది. వారి శ్రమ, నిబద్ధత చూసి గర్వంగా ఉంది. మహిళా నాయకురాలిగా యశస్విని రెడ్డి చూపుతున్న నాయకత్వం యువతరానికి ఆదర్శంగా నిలుస్తోంది. చిన్న వయసులోనే ఆమె ప్రజల సమస్యల పట్ల చూపిస్తున్న జాగ్రత్త, నిబద్ధత నాకు ఎంతో స్ఫూర్తిదాయకం. ఈ సమావేశం మహిళా శక్తిని ఒక్కచోట చేర్చిన గొప్ప వేదిక. మనందరం సంఘటితంగా ముందుకు సాగితే, పాలకుర్తి మాత్రమే కాకుండా రాష్ట్రం అంతా మార్పు దిశగా కదలుతుంది అని అన్నారు..ఈ కార్యక్రమంలో పలు మండలాల మహిళా అధ్యక్షులు, నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు. చర్చలు, సలహాలు, సూచనలతో ఈ సమావేశం ఉత్సాహభరితంగా సాగింది..

# పోలవరం బనకచర్ల ప్రాజెక్ట్ చేపట్టడం అక్రమం, అన్యాయం. ఎంపీ రవిచంద్ర

**తొలి సమయం వరంగల్ జూన్ 18**

ఏపీ ప్రభుత్వం విభజన చట్టాన్ని ఉల్లంఘిస్తూ అపెక్స్ కౌన్సిల్లో చర్చించకుండా పోలవరం బనకచర్ల ప్రాజెక్టు వంటి విషయాల్లో దూకుడుగా వ్యవహరించడం బిఆర్ఎస్ పార్టీ పక్షాన మేము వ్యతిరేకిస్తున్నాం .కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖలు ToR జారీ చేయడానికి సన్నాహాలు చేస్తోందని తెలిసింది. పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ %జూాజ% ఎజెండాలో చర్చించడం జరిగింది. కేంద్ర జలశక్తి శాఖ కూడా ప్రాజెక్ట్ ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును ఆమోదించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నట్టు తెలిసింది. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం విభజన చట్టాన్ని ఉల్లంఘించి కేంద్రం అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయకుండా ప్రాజెక్ట్ అనుమతులు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర గోదావరి -బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్ పై నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కు హాజరై పార్టీ అధ్యక్షులు , తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర మార్గ నిర్దేశనంలో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు బలమైన వాదన వినిపించారు ప్రాజెక్ట్ చేపట్టడం అక్రమం, అన్యాయం అని, దీనిని తమ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారుఈ ప్రాజెక్ట్ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ, దీనిని వెంటనే రద్దు పర్చాల్సిందిగా తెలంగాణ ప్రజల పక్షాన కేంద్రం ముందు రాష్ట్ర ప్రభుత్వం తన వాదనను గట్టిగా వినిపించాలని ఎంపీ వద్దిరాజు కోరారుబీఆర్ఎస్ సలహాలు,సూచనలను ఏ మాత్రం పరిగణనలోకి తీసుకోకుండా కేసీఆర్ గారిపై రేవంత్ రెడ్డి నిందారోపణలకు దిగడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఎంపీ రవిచంద్ర సమావేశం నుంచి వాకౌట్ చేశారుసమావేశంలో తాను మాట్లాడిన సారాంశాన్ని ఎంపీ వద్దిరాజు సచివాలయం మీడియా పాయింట్ విలేకరులకు వివరించారుఆంధ్ర ప్ర దేశ్ విభజన చట్టం ప్రకారం ఏదైనా ఒక రాష్ట్రం కొత్త ప్రాజెక్టును చేపట్టితే అపెక్స్ కౌన్సిల్లో ప్రాజెక్టు వివరాలను పెట్టి చర్చించి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. గతంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఇదే కారణం చూపించి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కాలేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, తుమ్మిళ్ల, భక్త రామదాస్, దిండి వంటి ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వానికి కేంద్ర జలశక్తి శాఖకు కృష్ణా గోదావరి బోర్డులకు ఫిర్యాదు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా మీకు గుర్తు చేస్తున్నాను. ఇప్పుడు ఏపీ ప్రభుత్వం విభజన చట్టాన్ని ఉల్లంఘిస్తూ అపెక్స్ కౌన్సిల్లో చర్చించకుండా పోలవరం బనకచర్ల ప్రాజెక్టు వంటి విషయాల్లో దూకుడుగా వ్యవహరిస్తోంది. కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖలు %ుశీ=% జారీ చేయడానికి సన్నాహాలు చేస్తోందని తెలిసింది. పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ %జూాజ% ఎజెండాలో చర్చించడం జరిగింది. కేంద్ర జలశక్తి శాఖ కూడా ప్రాజెక్ట్ ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును ఆమోదించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నట్టు తెలిసింది. నిజానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం విభజన చట్టాన్ని ఉల్లంఘించి చేస్తున్న ఈ చర్యలను చర్చించడానికి కేంద్రం అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయకుండా ప్రాజెక్ట్ అనుమతులు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టడం శోచనీయం. వాస్తవానికి, ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును వెనక్కి పంపి, అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో చర్చించాల్సి ఉండేది.కాబట్టి వెంటనే



అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్ర జలశక్తి శాఖకు సీఎం లేఖ రాయాలని కోరుతున్నాం. తెలంగాణ ప్రయోజనాలను దబ్బతీసే ఈ అంశాలపై త్వరలోనే అఖిలపక్ష ఢిల్లీకి తీసుకెళ్లాల్సి ఉంటుంది.ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి పోలవరం బనకచర్ల ప్రాజెక్టు నిలిపివేయాలని ఏకవాక్యత తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలి. కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులకు జాతీయ హోదా కల్పించమని అడిగినా, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా కోరగా కేంద్రం మాత్రం పట్టించుకోలేదు. వరద జలాలపై ఆధారపడ్డ ఏపీ ప్రాజెక్ట్ కోసం అనుమతులతో పాటు నిధులను కూడా సమకూర్చుతోంది. బ్యాంకుల నుండి రుణాలు సేకరించడానికి FRBM పరిమితిని కూడా సడలించడానికి సిద్ధపడింది. తెలంగాణ ప్రాజెక్టులపై ఈ వివక్షను చూపిస్తున్న కేంద్రాన్ని నిలదీయాలని ఈ సమావేశం ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాం. పై అంశాల సహకారం కోసం రాష్ట్రం నుండి ప్రతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపీలు కృషి చేయాలని కోరుతున్నాం.అవసరమైతే తెలంగాణ ప్రభుత్వం పోలవరం బనకచర్ల ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో పోరాటం చేయాలి.

# ప్రభుత్వ సన్న బియ్యం భోజన కార్యక్రమంలో

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రెడ్డి



**తొలి సమయం తొర్రూరు ఫిబ్రవరి 18**

తొర్రూరు పట్టణంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో, ప్రభుత్వంతో ప్రజలకు అందిస్తున్న సన్న బియ్యం పథకాన్ని సాక్షిగా చూపించేలా ఒక వినూత్నకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకురాలు తన ఇంట్లో ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమంలో యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నునవత్ రాధ పాల్గొన్నారు. .సన్న బియ్యం ద్వారా లబ్ధిపొందుతున్న మహిళలతో కలిసి భోజనం చేయడం ద్వారా ఈ పథకం నిజంగా సామాన్యుల జీవనాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో నేతలు స్వయంగా తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు తమ అభిప్రాయాలను, ఈ పథకం వల్ల పొందుతున్న లాభాలను నేతల దృష్టికి తీసుకువచ్చారు..ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. ప్రజల ఆహార భద్రతను కాపాడటానికి సన్న బియ్యం పథకం ఎంత ముఖ్యమో, ఈ భోజనంలో పాల్గొన్న తర్వాత మరింత స్పష్టంగా అర్థమైంది. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ఎలా అమలవుతున్నాయో ప్రత్యక్షంగా చూసే అవకాశం ఇది. మహిళల అభ్యున్నతికి, కుటుంబాల ఆరోగ్యానికి ఈ పథకం గొప్ప తోడ్పాటు అని ప్రజా ప్రభుత్వం లో పెదలందరికి న్యాయం జరుగుతుంది అని తెలిపారు..టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. ఈ కార్యక్రమం నాకు ఆవేదనతో పాటు గర్వాన్ని కూడా కలిగించింది. పేద ప్రజల జీవితాల్లో ఈ రేషన్ పథకం ఎంత ప్రభావం చూపిస్తుందో నేడు ప్రత్యక్షంగా చూశాం. మన పాలన లోపం లేకుండా ప్రజల అవసరాలను నిజంగా తీరుస్తున్నామని నమ్మకంగా చెప్పగలగడం గొప్ప విషయం. మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల సమస్యల్ని నేరుగా స్వీకరిస్తూ, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సమర్థంగా ప్రజల్లోకి తీసుకెళ్లుతున్నారు. ఈ కార్యక్రమం ఆ దిశగా ఒక ఉదాహరణ అని అన్నారు..ఈ కార్యక్రమం అనంతరం మహిళా నాయకులతో కలిసి చర్చలు నిర్వహించడమూ జరిగింది. మహిళలు తమ జీవనశైలిలో జరిగిన మార్పులను పంచుకుంటూ నేతల పట్ల కృతజ్ఞతలు తెలిపారు..

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101

## మందమర్రిలో ఎస్ఎస్‌జీ ఉత్పత్తుల ప్రదర్శన ప్రారంభం

**- స్టాల్స్ ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్ రాజలింగు**



**మందమర్రి, జూన్ 18**

మున్సిపల్ 100 రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం మున్సిపల్ ఆవరణలో మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు మెప్మా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెప్మా స్వయం సహాయక సంఘాలు స్వయంగా తయారు చేసినటువంటి దేశీ నెయ్యి. పచ్చళ్ళు. స్వీట్స్. బుట్టలు ప్రదర్శనకు ఉంచారు. అదేవిధంగా మగ్గం వర్క్ మెటీరియల్, గోవుపేడతో చేసిన ఉత్పత్తులు, వేస్ట్ మెటీరియల్ తో చేసిన ఉత్పత్తులు ప్రదర్శించారు. వీటితో పాటు వెదురు బుట్టలు, వైరు బుట్టలు. మొదలగునవి ప్రదర్శించడం జరిగింది. స్టాల్స్ ఏర్పాటు చేయడమే కాకుండా ఉత్పత్తుల అమ్మకాలు చేపట్టడం జరిగింది. ఈ కార్య మానికి పట్టణంలో ఉన్న వివిధ బ్యాంకుల మేనేజర్లు ముఖ్యఅతిథులుగా హాజరు కావడం జరిగింది. భవిష్యత్తులో స్వయం సహాయక సంఘాల సభ్యులకు తమ బ్యాంకుల ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.రాజలింగు, రెవెన్యూ ఆఫీసర్ పి.కృష్ణ ప్రసాద్ మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.సుమతి, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీరాజు, జూనియర్ అసిస్టెంట్ వసంత్, రాజ్ కుమార్, వార్డ్ ఆఫీసర్స్, ఇతర మున్సిపల్ సిబ్బంది, మెప్మా రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పరిశీలన

**-జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**



**బయ్యారం, జూన్ 18.**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో బుధవారం మండలంలోని బయ్యారం ,కొత్తపేట గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ళ మార్కింగ్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేదవారి ఇంటి నిర్మాణం కోసం ఏర్పాటుచేసిన ఈ పథకం జిల్లాలో క్షేత్రస్థాయిలో పనులు వేగంగా పురోగతిలో ఉన్నాయని, ప్రత్యేక అధికారులు ప్రతిరోజు ఉదయం సాయంత్రం క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ ఉన్నారని, ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చుటకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉంటూ పనులు నిర్వహించాలని ఆదేశించారు.సంబందిత అధికారులు ప్రభుత్వ లక్ష్యాలను ప్రజలకు అవగాహన కల్పిస్తూ పనులు వేగవంతంగా అయ్యేటట్లు చూడాలని అన్నారు.

## మట్టి తొలకంపై మౌనమేల

**బయ్యారం పెద్ద చెరువు అక్రమ మట్టి నిల్వలపై అధికారుల చర్యలు శూన్యమేనా...!**

**అధికారుల కనుసన్నల్లో అక్రమ మట్టి తోలకాలు జరిగాయా...?**

**బయ్యారం, జూన్ 18**

మండలంలోని బయ్యారం పెద్ద చెరువులో కొంతమంది ఇటుక బట్టి వ్యాపారులు ఎటువంటి అనుమతి లేకుండా చెరువు మట్టిని తరలిస్తూ చెరువు మెట్ట భూముల్లో డంపులుగా నిలువలు చేసుకున్నారని, మంగళవారం తోవ్వ కథనాన్ని ప్రసారం చేసినా,అధికారులు చర్యలు తీసుకోవడానికి వెనక ముందు ఆడుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. రాత్రి సమయమైతే చెరువులోనే జెసిబి యంత్రాలు, ట్రాక్టర్ల సహాయంతో యదేచ్ఛగా మట్టి తరలిస్తూ మూల పోచారం సమీపంలో డంపులుగా నిల్వ చేస్తున్నారు.దీనిపై మైనింగ్ శాఖ, రెవిన్యూ , ఇరిగేషన్ శాఖ లో అధికారులు పట్టించుకోవాల్సి ఉన్నా వారు పట్టించుకోక పోవడంలో ఆంతర్యం ఏమిటని,వారి కనుసన్నల్లోనే ఈ తంతు జరుగుతుందా అనే అనుమానాలు,పలువురు ఆరోపణలు పెద్ద ఎత్తున వినపిస్తున్నాయి ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు అక్రమ మట్టితోలకాలపై,మట్టి డంపుల నిల్వలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా మంద ఉదయ్ జన్మదిన వేడుకలు

**యాదాద్రి జూన్ 18**

రామన్నపేట మండలం టిఆర్ఎస్ యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి మంద ఉదయ్ జన్మదిన వేడుకలు నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు కళ్లెం స్వామి టిఆర్ఎస్ యువ నాయకులు పావురాల నరసింహ యాదవ్ కళ్లెం ఆంజనేయులు రుద్రవరం రాకేష్ పాల్గొన్నారు.

# బాపూ విమానం కొన్నాడు...




- **ఫోన్ టాపింగ్ ద్వారా డబ్బులు, అధికారం, అంతులేని ఆస్తులు భూములు పోగేసు కున్నారు. అవ్వి జప్తి అవుతాయా!**
- **అసలు కథ బహిర్గతం అవుతోంది!**
- **చట్టం తన తన పని తాను చేసుకుంటూ పోతే.. కల్వకుంట్ల చరిత్ర ఇక రాజకీయ సమాధి**

**' ఫోన్ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రోజురోజుకు కొత్త పరిణామంతో ముందుకు వస్తుంది, దేశం మొత్తం గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి, ఫోన్ టాపింగ్ వైపే తొంగి చూస్తోంది, తెలంగాణ రాష్ట్రం తో పాటు ఆంధ్రప్రదేశ్, మరియు కేంద్ర ప్రభుత్వ మంత్రులు, సుప్రీంకోర్టు జడ్జిలు, హైకోర్టు జడ్జీ, రాజకీయ ప్రత్యర్థులు కాంగ్రెస్ బీజేపీ నాయకుల ఫోన్లను కెసిఆర్ ఆదేశాల మేరకే ఎస్ ఐ బి చీఫ్ ప్రభాకర్ రావు ట్యాపింగ్ కు పాల్పడ్డారని సిట్ విచారణ లో ఒప్పుకున్నట్లు వార్తలు వైరల్ అవుతున్నాయి.సినీ తారలు,భార్యభర్తల వ్యక్తిగత వ్యవహారాలు, ఆఖరికి తన కుటుంబం ఫోన్ కూడా టాపింగ్ చేశారని జనం పిచ్చాపాటిగా మాట్లాడుకుంటూ నవ్వు కుంటున్నారు.. అంతెందుకు హోమ్ మినిస్టర్ అమిత్ షా ఫోన్ కూడా ట్యాపింగ్ చేసారు అని వార్తలు షికారు చేస్తున్నాయి"**



**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ జూన్ 18 :**

ఆశకు అంతు ఉండాలి దురాశ దుఃఖానికి చేటు అన్నట్లు తెలంగాణ సెంటిమెంట్ ను తన మాటల ఊటల గారడిని పండించి తెలంగాణ తెచ్చారు, ఓ సమయంలో తెలంగాణ జాతి పిత కెసిఆర్ అనుకున్నాం కాని కెసిఆర్ ఘోరంగా వైఫల్యం చెందుతున్నారు. యద్భావన తద్గతి అన్నట్లు మనిషి ఏ ఆలోచనతో పరిణతి చెందుతాడో అదే ఫలితం వస్తుంది అని గీతా సారాంశం చెబుతుంది కెసిఆర్ కు అదే జరుగుతోంది,

పది సంవత్సరాలు పరిపాలన కంటే ఆస్తులు పోగేసుకోవడం లోనే కెసిఆర్ మక్కువను చూపారా! అంటే నిజమే అనే సమాధానాలు వస్తున్నాయి కాలేశ్వరం ప్రాజెక్టు లో జరిగిన దోపిడీ పై సబ్బండ సామాజిక ఉద్యమకారులు, మేధావులు, విద్యార్థి ఉద్యమకారులు విశ్లేషణకుల వివరణలు ఖండనలు మొత్తం గా కెసిఆర్ దోపిడీకి పరాకాష్టగా నిలిచాయి, తనయుడు కేటీఆర్ ఈ కార్ రేస్ అవినీతికి పాల్పడ్డడా.. లేదా అంటుంచితే ముఖ్యమంత్రి అనే ప్రోటోకాల్ ను గౌరవించకుండా మాట్లాడిన పరుష మాటలు తెలంగాణ సమాజంలో తీవ్రమైన వ్యతిరేకతను మూటగట్టుకున్నారు. సిబిఐ ముందుకు వస్తున్న క్రమంలో జనంతో జేజేలు కొట్టించుకోవడం తెలంగాణ నలుమూలల నుండి అశేషమైన అవసరం లేని జనంతో పెడబొబ్బలు పెట్టించారే అక్కడే వాళ్ళ అతి పోకడలు వ్యక్తం అయ్యాయి. కాలేశ్వరం అవినీతి విచారణకు గోష్ కమిటీ ముందుకు వస్తున్నప్పుడు కెసిఆర్ చేతికి రంగు గుడ్డ పట్టించుకోని యుద్ధభూమికి వచ్చినట్లు వచ్చారు, విచారణకు వచ్చే ముందు తండ్రి కొడుకుల ఆటిట్యూడ్ లో ఏ మాత్రం తగ్గేదేలే అన్నట్లు ఉన్నది అని పబ్లిక్ అభిప్రాయాలను కొనసాగుతున్నాయి.

అధికారం పోయాక మౌనం అంగీకారం అన్నట్లు ఉండకుండా పిచ్చి ప్రేలాపనలకు తెరదీశారు,ప్రతిపక్షంగా పాత్ర పోషించడానికి కంటే వాళ్లను వాళ్లు రక్షించుకోవడంకోసం ఆత్మరక్షణలో పడ్డట్టు వాళ్ల అరుపులు కేకలు బూతుల ద్వారా బూతుల ద్వారా బహిర్గత మౌతున్నారు అనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. డబ్బులు పోగేసుకోవడం కోసం ఫోన్ టాపింగ్ కు పాల్పడ్డ విధానం వాళ్లలో ఉన్న ధనదాహానికి పరాకాష్టగా తెలుస్తోంది. పక్క రాష్ట్రం లోని రాజకీయాల్లో తలదూరుస్తూ టాపింగ్ కు పాల్పడి చంద్రబాబును టచ్ చేసారు, చంద్రబాబును రాజకీయంగా దెబ్బతీసే వ్యూహంలో భాగంగా జగన్ కు ఎప్పటికప్పుడు సమాచారం ఇచ్చారనిటాక్ నడుస్తోంది... మహారాష్ట్ర రాజకీయాల్లో పెట్టుబడులు పెడుతూ టిఆర్ఎస్ పాలన విధానం గురించి మీడియాల్లో యాడ్స్ ఇచ్చుకుంటూ బాకాలు ఊదించుకున్నారు, పోలీస్ వ్యవస్థ రెవెన్యూ,వ్యవస్థ లను నిర్వీర్యం చేశారని టాక్ నడుస్తుంది, ధరణి పేరున



రాష్ట్రంలోని భూ రికార్డులన్ని కదిలించి వేలాది ఎకురాల భూముల హననానికి పాల్పడి అపవాదు..దేశంలో ఏ ప్రాంతీయ పార్టీలకు లేని ఆస్తులు బి ఆర్ ఎస్ కు ఉన్నాయి,బాపూ విమానం కొన్నాడు అంటే మతలబు ఇదే కావొచ్చు.ఇప్పుడు ఈ- కార్ రేస్, కాలేశ్వరం అవినీతి, ఫోన్ టాపింగ్ నేరాల పేజీలు ఓపెన్ అయ్యాయి. ఇంకా మిషన్ భగీరాథ, మిషన్ కాకతీయ, అవినీతి పేజీలు కూడా తెరువనున్నారని తెలుస్తోంది, కేంద్రం ప్రభుత్వ చిత్త శుద్ధితో ఉండి, చట్టాలు తన పనులు తాను చేస్తే.. కల్వకుంట్ల ఫ్యామిలీ చరిత్ర ఇక రాజకీయ సమాధి కావొచ్చును అనే అభిప్రాయాలు సర్వత్రా కొనసాగుతున్నాయి

## ప్రమాదకరంగా మారిన ఆసిఫ్ నహర్ కాల్వ కట్టను ముందస్తు మరమ్మత్తు చేయాలి

**సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం**

**రామన్నపేట, జూన్ 18**

మునిపంపుల గ్రామ పరిధిలో ఆసిఫ్ నహర్ కాలువ(రాచకాల్వ) శిథిలావస్థకు చేరి అధిక వర్షాలు వస్తే తెగిపోయే ప్రమాదం ఉందని కట్టను వెంటనే మరమ్మత్తులు చేసి పరిష్కృతంగా పేరుకుపోయిన కంపచెట్లను తొలగించి ముందస్తు చర్యలు చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం డిమాండ్ చేశారు. మునిపంపుల సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం తహసిల్దార్ లాల్ బహుదూర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 100 సంవత్సరాల క్రితం నిర్మించిన ఆసిఫ్ నగర్ కాలువ కట్ట పూర్తిగా శిథిలావస్థకు చేరి భారీ వర్షాలు వచ్చినప్పుడు నీటి సామర్థ్యం పెరిగి కట్టమీద పొంగిపోవడంతో సమీపంలో ఉన్న దళిత కాలనీ బిక్కుబిక్కుమంటూ కాలమెల్ల తీయాల్సి వస్తుంది అన్నారు. ఈ సంవత్సరం అధిక వర్షాలు ఉన్నాయని వాతావరణ సూచనలు దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యలు చేపట్టి ప్రమాదాన్ని అరికట్టాలని అన్నారు. కట్టపై విపరీతంగా పేరుకుపోయి రైతులకు వ్యవసాయ కూలీలకు గీత కార్మికులకు రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్న కంపచెట్లను ఉపాధి హామీ పథకం ద్వారా తొలగించి సమస్య పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ



సభ్యురాలు జంపాల అండాలు మండల కమిటీ సభ్యులు తొలుపునూరి శ్రీనివాస్ శాఖ కార్యదర్శి తాళ్లపల్లి జితేందర్, పావురాల మచ్చ గిరి,నాయకులు జోగులశ్రీనివాస్, జంపాల ఉమాపతి,బూడిద బిక్షం,గంటపాక శివకుమార్, అప్పం సురేందర్ సిరిశాల యాదగిరి జోగుల సాయికుమార్ కనుకుంట్ల ఉపేందర్, తుర్కపల్లి నరేష్,జంపాల మహేష్,ఎడ్ల ధనమ్మ,బొడ్డుపల్లి సంధ్య, నోముల మంగమ్మ,గంటపాక అశ్విని,గంప పద్మ,మమతా, షఫీ తదితరులు పాల్గొన్నారు.